# అధైర్యపడొద్దు..అండగా నేనున్నా



మాజీ మంత్రి హరీశ్‌రావుకు పుష్పగుచ్ఛం అందిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



సంగారెడ్డిలో కృతజ్ఞతా సభకు హాజరైన బీఆర్ఎస్ శ్రేణులు

## ఒక్క ఫోన్ చేస్తే చాలు.. గంటలో మీ ముందుంటా..

- కార్యకర్తల పనితనమే ప్రభాకర్‌ను గెలిపించాయి
- సమస్యలొస్తే ఏడుగురు ఎమ్మెల్యేలం పరిష్కరిస్తాం
- బీఆర్ఎస్ కుటుంబంతోనే సంగారెడ్డిలో విజయం
- వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటుదాం
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు

సంగారెడ్డి, డిసెంబరు 12: బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు ఒక్క ఫోన్ చేస్తే చాలు గంటలో మీ ముందుంటానని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు భరోసానిచ్చారు. బుధవారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని 12వ వార్డు జేఆర్ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాలులో బీఆర్ఎస్ సంగారెడ్డి నియోజకవర్గ కృతజ్ఞతా సభ టీఎన్జీవోస్ మాజీ అధ్యక్షుడు మామిళ్ల రాజేందర్ అధ్యక్షతనలో నిర్వహించారు. సభకు ముఖ్య అతిథిగా మాజీమంత్రి హరీశ్‌రావు హాజరయ్యారు. పోలింగ్ బూత్‌లలో అత్యధిక మెజార్టీ ఇచ్చిన బూత్ కమిటీ కన్వీనర్లను ఘనంగా సన్మానించారు. అనంతరం హరీశ్‌రావు మాట్లాడుతూ బీఆర్ఎస్ అధికారంలో లేదని, పాలకపక్షం చేసే మోసాలకు గురికావొద్దని సూచించారు. కార్యకర్తలు అధైర్యపడకుండా ఉండాలని, అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఏ సమస్యలొచ్చినా ఉమ్మడి మెక్ జిల్లాలో ఏడుగురు ఎమ్మెల్యేలం ఉన్నామని, మీ ఇబ్బందులు తీర్చేందుకు కలిసి పోరాటం చేసి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. బీఆర్ఎస్ కుంటుంబంతోనే సంగారెడ్డి గడ్డపై గులాబీ జెండా ఎగురవేసి చింతా ప్రభాకర్‌ను గెలిపించారని గుర్తు చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తాచాటాలని మనోధైర్యంతో పోరాడితే విజయం సాధిస్తామన్నారు. జిల్లాలోని పదిస్థానాల్లో ఏడింటిలో విజయం సాధించి మూడింటిలో ఓటమి చెందామని, నారాయణఖేడ్‌ను స్వల్పమెజార్టీతో కోల్పోయమన్నారు. అలాగే మెదక్, అందోల్‌లో ఓటమి చెందినా ప్రజలకు ఎప్పుడూ దగ్గరగానే ఉంటామన్నారు. చింతా ప్రభాకర్ ఆరోగ్యం బాగలేకున్నా గెలుపే లక్ష్యంగా పనిచేయడం సంతోషకరమన్నారు. 2001 నుంచి 2014 వరకు ఉద్యమాలతో రాటుదేలిన బీఆర్ఎస్‌కు ఇదొక్క లెక్కకాదని, కార్యకర్తలు మనోనిబ్బరంతో ఉండాలని కోరారు. పాలకపక్షం చేసే చిల్లర రాజకీయాలకు తలొగ్గకుండా బీఆర్ఎస్ కార్యకర్తలు ఏ ఎన్నికలు వచ్చినా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ప్రత్యేక తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో అని చావు నోటి దగ్గరికి వెళ్లివచ్చిన కేసీఆర్‌కు ఇలాంటివి కొత్తకావన్నారు. అభివృద్ధి చేసినం.. అయినా ప్రజలు మార్పు కోరుతూ కాంగ్రెస్‌కు అవకాశం ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ప్రజా వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ప్రశ్నించాలని కార్యకర్తలకు సూచించారు. కేవలం రెండుశాతం ఓట్లతో అధికారం కోల్పోయమని, వచ్చే ఐదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుందని హరీశ్‌రావు ధీమా వ్యక్తం చేశారు.

### నా గెలుపు హరీశ్‌రావుకు అంకితం: ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



మాజీమంత్రి హరీశ్‌రావు సలహాలు, కార్యకర్తల కృషితో సంగారెడ్డిలో గులాబీ జెండాఎగురవేశామని, ఈ విజయం హరీశ్‌రావుకు అంకితమని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. తన ఆరోగ్యం బాగాలేకున్నా అన్నా నేనున్నా అంటూ నిరంతరం వెన్నంటే ఉంటూ కార్యకర్తలు, నాయకులకు దిశానిర్దేశం చేసి విజయతీరాలకు చేర్చారన్నారు. ఏ కష్టమొచ్చినా కార్యకర్తలు, నాయకులు, ప్రజలకు అండగా ఉంటానని, తన గెలుపునకు కృషి చేసిన ప్రతి ఒక్కరికీ పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు. నవంబర్, డిసెంబర్ నెలల్లో కేసీఆర్ ప్రభుత్వం రైతుబంధు వేయాల్సి ఉన్నా కాంగ్రెస్ ప్రభుత్వం పాత పద్ధతిలో వేస్తామని ప్రకటించడం శోచనీయమన్నారు. కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చన హామీలను నెరవేర్చకుంటే ప్రజలతో కలిసి ప్రభుత్వంపై పోరాటం చేస్తామన్నారు.

### సోషల్ మీడియాలో చక్కర్లు: దేవీప్రసాద్

ఉమ్మడి జిల్లాలోని పది స్థానాల్లో సంగారెడ్డి, జహీరాబాద్ ఓడిపోతాయని సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టాయని దేవీ ప్రసాద్ గుర్తు చేశారు. ఎన్నికల ఫలితాల్లో మాత్రం అందుకు విరుద్ధంగా విజయం సాధించామన్నారు. అధికారంలో లేమని బాధలో కార్యకర్తలు ఉన్నారని, ప్రజల తీర్పుకు కట్టుబడి బీఆర్ఎస్ నాయకులు నడుచుకుంటారన్నారు. ఉమ్మడి జిల్లాలో ఆత్మగౌరవాన్ని నిలబెట్టిందని, ఏడుస్థానాల్లో గెలుపే నిదర్శనమన్నారు. ఐదేండ్లలో ప్రతిపక్షంలో ఉండి ప్రజలకు ప్రభుత్వం అందించే సంక్షమం, అభివృద్ధి సరిగ్గా అందకుంటే నిలదీస్తారన్నారు. రైతుబంధుకు పాత పద్ధతిలో నిధులు రైతుల ఖాతాల్లో జమచేస్తమని ప్రకటించడం సంతోషకరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టే ప్రజా వ్యతిరేక విధానాలపై కార్యకర్తలు నిలదీయాలని, పార్టీ అధినేత కేసీఆర్, హరీశ్‌రావుల నాయకత్వంలో పనిచేసేందుకు సిద్ధంగా ఉండాలని కోరారు. కృతజ్ఞత సభలో జడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీ, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి, మాజీఎమ్మెల్సీ పాతూరి సుధాకర్‌రెడ్డి, డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యమ్, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, జడ్పీటీసీ కొండల్‌రెడ్డి, మండలాల ఎన్నికల ఇన్‌చార్జులు అంజన్నయాదవ్, మాధవరెడ్డి, తిరుపతిరెడ్డి, నాయకులు ముఖీమ్, శివరాజ్ పాటిల్, రాజేశ్వర్‌రావు దేశ్‌పాండే, ఎంఏ హకీమ్, ఆత్మకూర్ నగేశ్, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### కలిసికట్టుగా విజయం సాధించాం: ఎర్రోళ్ల శ్రీనివాస్



కలిసికట్టుగా పనిచేసి విజయం సాధించామని ఎర్రోళ్ల శ్రీనివాస్ అన్నారు. సంగారెడ్డిని గెలిపిస్తేనే తనకు ముఖం చూపించాలని మాజీమంత్రి హరీశ్‌రావు అన్న మాటలను నిజం చేయడం సంతోషంగా ఉందన్నారు. 24 గంటల్లో 20 గంటలు పనిచేసే తత్వమున్న నాయకుడు హరీశ్‌రావని, గెలుపే లక్ష్యంగా పని చేయడంతో చింతా ప్రభాకర్ విజయం సాధించారన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలోకి రాకపోవడం బాధాకరంగా ఉందని, సంగారెడ్డిలో అభ్యర్థి గెలుపులో ఎవరికైనా ఇబ్బంది కలిగిస్తే క్షమించాలని కోరారు.



జహీరాబాద్ కృతజ్ఞత సభలో మాట్లాడుతున్న మాజీ మంత్రి హరీశ్‌రావు



సమావేశానికి హాజరైన పార్టీ శ్రేణులు

# మాది ప్రజాపక్షం

- ఉమ్మడి మెదక్ జిల్లాలో 7 స్థానాల్లో గెలుపొందాం
- పదేండ్లలో తెలంగాణను ఎంతో అభివృద్ధి చేశాం
- బీఆర్ఎస్‌కు ఉద్యమాలు కొత్త కాదు
- స్థానిక, పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కష్టపడి పని చేయండి
- జహీరాబాద్ కృతజ్ఞతా సభలో మాజీ మంత్రి హరీశ్‌రావు

జహీరాబాద్, డిసెంబర్ 12: అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల పక్షాన ఉండి పోరాడుతామని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. మంగళవారం జహీరాబాద్ పట్టణంలోని పీవీఆర్ పంక్షన్‌హాల్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ కృతజ్ఞతా సభకు హాజరై మాట్లాడారు. ఉమ్మడి జిల్లాలోని 7 శాసన సభ స్థానాల్లో బీఆర్ఎస్ గెలుపొందింది.. నారాయణఖేడ్, మెదక్ స్థానాల్లో తక్కువ మెజార్టీతో ఓడిపోయామన్నారు. బీఆర్ఎస్‌కు జయాలు, అపజయాలు కొత్త కాదన్నారు. 2 శాతం ఓట్ల తేడాతో బీఆర్ఎస్ అధికారం కోల్పోయిందన్నారు. బీఆర్ఎస్ తెలంగాణ తెచ్చిన పార్టీ అని, తెచ్చిన తెలంగాణను పదేండ్లలో ఎంతో అభివృద్ధి చేశామని తెలిపారు. తెలంగాణ సాధనే లక్ష్యంగా జహీరాబాద్‌లో 24 గంటలు రాస్తారోకో చేశామని, మెదక్ జైళ్లలో మూడు రోజులున్నానని గుర్తుచేశారు. మంత్రి, ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేశాం. బీఆర్ఎస్‌కు పదవులు కొత్త కాదన్నారు. తెలంగాణ కోసం కేసీఆర్ 11రోజుల ఆమరణ దీక్ష చేస్తే ఢిల్లీ ప్రభుత్వం తెలంగాణ ఇచ్చిందన్నారు. సాధించిన రాష్ట్రాన్ని అటవీ ఉత్పత్తుల్లో నంబర్ వన్ స్థానంలో నిలిపామన్నారు. సమావేశంలో జహీరాబాద్, సంగారెడ్డి ఎమ్మెల్యేలు కొనింటి మాణిక్‌రావు, చింతా ప్రభాకర్, మాజీ ఎమ్మెల్సీ సుధాకర్‌రెడ్డి, జడ్పీ చైర్మన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవీప్రసాద్‌రావు, టీఎస్ఐడీసీ మాజీ చైర్మన్ తన్వీర్, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నరోత్తం, రైల్వే బోర్డు సభ్యులు షేక్ ఫరీద్, టెలికం బోర్డు సభ్యుడు పవార్ శంకర్‌నాయక్, ఆత్మ కమిటీ చైర్మన్ పెంటారెడ్డి, మాజీ సీడీసీ ఉమాకాంత్ పాటిల్, న్యాల్‌కల్ జడ్పీటీసీ స్వప్న భాస్కర్, బీఆర్ఎస్ మండలాల అధ్యక్షులు నర్సిములు, వెంకటేశం, తట్టు నారాయణ, శ్రీనివాస్ రెడ్డి, నాయకులు గోవర్ధన్‌రెడ్డి, మంకల్ సుభాశ్, అల్లాడి నర్సిములు, కుద్బొద్దీన్, నర్సింహారెడ్డి, నరేశ్, గోటిగార్‌పల్లి భూమయ్య, శ్రవంతిరెడ్డి, మాణ్యమ్మ, మంజుల, అనూషమ్మ పాల్గొన్నారు.

### ప్రజల కోసమే పని చేస్తాం

నాయకులు, కార్యకర్తలు ధైర్యం కోల్పోవద్దని, బీఆర్ఎస్ అండగా ఉంటుందని హరీశ్‌రావు హామీ ఇచ్చారు. జహీరాబాద్ ప్రజలకు అన్యాయం జరిగితే సమాచారం ఇవ్వండి... 2 గంటల్లో మీ వద్దకు వస్తాన్నారు. వచ్చే మున్సిపల్, పంచాయతీ, జిల్లా పరిషత్, పార్లమెంట్ ఎన్నికల్లో కష్టపడి పని చేసి బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు. కాంగ్రెస్ శాసన ఎన్నికల్లో తప్పుడు ప్రచారాలు చేసిందని, ఎన్నో హామీలిచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. ప్రతిపక్షంలో ఉన్నా అధికారంలో ఉన్నా ప్రజల కోసమే పని చేస్తామని తెలిపారు. ఒక ఏడాది కాంగ్రెస్ పాలనను చూసి ప్రజా సమస్యలపై పోరాడుతామన్నారు. కార్యకర్తలు, నాయకుల కృషితో ఎమ్మెల్యే మాణిక్‌రావు రెండోసారి విజయం సాధించారన్నారు. సంగమేశ్వర ప్రాజెక్టును పూర్తి చేసేందుకు ప్రభుత్వం వెంట పాడుదామని పిలుపునిచ్చారు. గోదావరి నీళ్లను జహీరాబాద్‌కు తీసుకువచ్చేందుకు కృషి చేయాలన్నారు. పార్టీ కోసం పని చేసిన నాయకులకు జిల్లా, రాష్ట్ర స్థాయిలో పదవులు ఇస్తామని చెప్పారు.